మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 182    బుధవారం    31 - 12 - 2025    పేజీలు: 8    వెల: 4

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



3లో..

### కోనసీమ రైతుల ముంపు సమస్యకు

# శాశ్వత పరిష్కారం

- శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణకు శ్రీకారం
- 35 రోజుల్లోనే హామీ అమలు
- రైతుల పక్షాన నిలిచిన కూటమి ప్రభుత్వం





మన గళం, కోనసీమ : దశాబ్దాలుగా కోనసీమ జిల్లా రైతులను వెంటాడుతున్న ముంపు సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం దొరికింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనగా, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ కీలక పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలు పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్, కేవలం 35 రోజుల్లోనే పరిపాలనా అనుమతులు సాధించి పనులు ప్రారంభించడం విశేషంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమైందని జనసేన పార్టీ పేర్కొంది. ఇచ్చిన గడువుకంటే ముందే పనులు ప్రారంభం కావడంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బంది వస్తే స్పందించే ప్రభుత్వం ఇదేనని నిరూపించడానికి ఈ ప్రాజెక్టే నిదర్శనమని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న డ్రెయినేజీ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు.

2లో..

### పశ్చిమ బెంగాల్‌లో హింసా రాజకీయాలు

# హద్దులు దాటాయి

- 300 మందికిపైగా బీజేపీ కార్యకర్తల హత్యలు
- 3 వేల మందికి పైగా గ్రామాలకు తిరిగి వెళ్లలేని పరిస్థితి
- టీఎంసీ జెండా మోసితేనే జీవించనిస్తామనే ఒత్తిడి



మన గళం, న్యూఢిల్లీ : కమ్యూనిస్టులు ఓడిపోయిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో హింస, ప్రతీకార రాజకీయాలు ముగుస్తాయని భావించామని, కానీ అవే ఇప్పుడు మరింత తీవ్రమయ్యాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. కమ్యూనిస్టులను మించి ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు హింసా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు పశ్చిమ బెంగాల్‌లో మూడు వందల మందికిపైగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని అమిత్ షా తెలిపారు. రెండు వేల ఇరవై ఒకటి ఎన్నికల తర్వాత కూడా మూడు వేల మందికిపైగా బీజేపీ

2లో..



### హెచ్‌ఏఎల్ తొలి విజయవంతమైన

# ప్రయాణం

- బెంగళూరులో చారిత్రక తొలి ఫ్లైట్
- కేంద్ర పౌర విమానయాన మంత్రి జెండా ఊపి ప్రారంభం



మన గళం, బెంగళూరు : భారత విమానయాన రంగంలో మరో కీలక మైలురాయి నమోదైంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన 'ధ్రువ్' న్యూ జనరేషన్ హెలి కాప్టర్ తొలి ప్రయోగాత్మక విమానయానాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో పౌర విమానయాన హెలికాప్టర్ రంగంలోకి హెచ్‌ఏఎల్ అధికారికంగా ప్రవేశించినట్టైంది. ఈ చారిత్రక ఘట్టం కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటుచేసుకుంది. ఈ తొలి విమానయానాన్ని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశీయంగా అభివృద్ధి చేసిన హెలికాప్టర్లు పౌర విమానయాన రంగంలోకి రావడం భారత్‌కు గర్వకారణమని

2లో..


# పండుగ రద్దీకి తగ్గట్లుగా రైల్వే చర్యలు

- అదనంగా మరో పదకొండు ప్రత్యేక రైళ్లు - ముందస్తు బుకింగ్స్‌కు పెరిగిన డిమాండ్



మన గళం డెస్క్ : సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునే తెలుగు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండుగ సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ భారీగా పెరుగుతుండటంతో, ప్రజా రవాణాపై ఒత్తిడి పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ అదనపు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు ప్రయాణించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే ప్రకటించిన రైళ్లకు అదనంగా మరో పదకొండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. జనవరి 7 నుంచి 12వ తేదీ మధ్య కాకినాడ-వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్ మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆయా రైళ్లలో ఏసీ కోచ్‌లు, స్లీపర్, సాధారణ బోగీలు అందుబాటులో

2లో..




### గ్రూప్-2 అభ్యర్థులకు

# హైకోర్టు భారీ ఊరట

- రిజర్వేషన్ రోస్టర్‌పై దాఖలైన పిటిషన్లు కొట్టివేత
- నియామక ప్రక్రియకు మార్గం సుగమం
- లక్షలాది నిరుద్యోగులకు ఉపశమనం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. దీంతో గత కొంతకాలంగా కొనసాగుతున్న

2లో..



# శ్రీశైలంలో చరిత్రాత్మక నిర్ణయం

- ముక్కోటి ఏకాదశికి చెంచులకు ఉచిత సర్వదర్శనం
- నెలలో ఒకరోజు చెంచులకు ప్రత్యేక దర్శనం
- సంప్రదాయాలకు పెద్దపీట వేసిన దేవస్థానం

మన గళం, శ్రీశైలం : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థాన పాలక మండలి చరిత్రాత్మక

2లో..

# ఏపీ పరిపాలనా ముఖచిత్రం మార్పు

- కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు
- జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెంపు
- డిసెంబర్ 31 నుంచి అధికారిక అమలు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా ముఖచిత్రం మరోసారి మారుతోంది. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో చేపట్టిన జిల్లాల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరింది. నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం పొందిన వెంటనే,

2లో..

### పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్

# తొలి ప్రయోగం విజయవంతం



మన గళం, చాందీపూర్ : భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ డీఆర్డీవో మరో కీలక విజయాన్ని సాధించింది. పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ (ఎల్ఆర్‌జీఆర్-120) తొలి ప్రయోగాన్ని ఒడిశాలోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ చాందీపూర్లో విజయవంతంగా నిర్వహించింది. డిసెంబర్ 29, 2025న జరిగిన ఈ ప్రయోగంలో రాకెట్ తన గరిష్ట పరిధి

2లో..

## పశ్చిమ బెంగాల్‌లో హింసా రాజకీయాలు హద్దులు దాటాయి

కార్యకర్తలు తమ సొంత గ్రామాలకు తిరిగి వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. తమ గ్రామాల్లో నివసించాలంటే అధికార పార్టీ జెండా మోసుకోవాలనే విధంగా ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజకీయ భిన్నాభిప్రాయాల పేరుతో హింస, భయాందోళనలకు పాల్పడడం సరికాదని, దేశం ఇలాంటి రాజకీయాలను అంగీకరించదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకి తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరిచే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను బీజేపీ ఎప్పటికీ సహించదని అమిత్ షా స్పష్టం చేశారు. రాజకీయ హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

## కోనసీమ రైతుల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై పూర్తి అవగాహనతో పనిచేయాలని అధికారులను సూచిస్తూ, డ్రెయిన్‌పై ఉన్న ఆక్రమణలపై ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టడం తగదని వ్యాఖ్యానించారు. నవంబర్ చివరి వారంలో కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కళ్యాణ్, శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కొబ్బరి తోటల రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేవలం నిధులు ప్రకటించి వెళ్లిపోయే రాజకీయాలు తాను చేయనని, సంక్రాంతి తర్వాత కోనసీమ అంతటా డ్రెయిన్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని అప్పుడే హామీ ఇచ్చారు. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరని, వాస్తవాలతోనే పాలన సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణతో కోనసీమ రైతుల చిరకాల స్వప్నం సాకారమవుతుందని, ముంపు సమస్య నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హెచ్‌ఏఎల్ తొలి విజయవంతమైన ప్రయాణం




అన్నారు. స్వదేశీ సాంకేతికతతో రూపొందిన ఈ హెలికాప్టర్ భవిష్యత్తులో దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు. 'ధ్రువ్' న్యూ జనరేషన్ హెలికాప్టర్ ఆధునిక సాంకేతిక లక్షణాలు, మెరుగైన భద్రతా ప్రమాణాలు, బహుముఖ వినియోగ సామర్థ్యంతో రూపొందించబడింది. వైద్య అత్యవసర సేవలు, విపత్తు నిర్వహణ, పర్యాటకం, కార్పొరేట్ రవాణా వంటి పౌర అవసరాలకు ఈ హెలికాప్టర్‌ను వినియోగించవచ్చని హెచ్‌ఏఎల్ అధికారులు తెలిపారు. తొలి ఫ్లైట్ విజయవంతం కావడంతో, రాబోయే రోజుల్లో మరిన్ని పరీక్షలు పూర్తి చేసి వాణిజ్య వినియోగానికి సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. దేశీయ విమానయాన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ఇది మరో బలమైన అడుగుగా భావిస్తున్నారు. హెచ్‌ఏఎల్ పౌర విమానయాన విభాగంలోకి ప్రవేశించడం భారత ఏరోస్పేస్ రంగానికి కొత్త అవకాశాలను తెరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీ పరిపాలనా ముఖచిత్రం మార్పు



ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుపై ఈరోజు అధికారిక తుది నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలు ఏర్పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరిగింది. ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా కార్యకలాపాలు సాగించనున్నాయి. ఈ రెండు కొత్త జిల్లాలు రేపటి నుంచి, అంటే డిసెంబర్ 31 నుంచి అధికారికంగా అమల్లోకి రానున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు పరిపాలన మరింత చేరువవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాల పునర్విభజనతో పాటు పలు నియోజకవర్గాలు, మండలాల పరిధుల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో నందిగామ మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌కు అనుసంధానించారు. అలాగే పెనుగొండ పట్టణానికి 'వాసవీ పెనుగొండ'గా నామకరణం చేశారు. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. రేపటి నుంచి కొత్త జిల్లాలు అమల్లోకి రానుండటంతో, అధికారిక బోర్డులు, ప్రభుత్వ రికార్డులు, సరిహద్దు రాళ్లలో అవసరమైన మార్పులు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కొత్త ఏడాదికి ముందే అమలులోకి వస్తున్న ఈ పరిపాలనా మార్పులు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేస్తాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన కొత్త పరిధులను తెలుసుకుని, సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

## పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ తొలి ప్రయోగం విజయవంతం

120 కిలోమీటర్లను విజయవంతంగా చేరుకుంది. ఈ ప్రయోగంలో రాకెట్‌ను ప్రణాళిక ప్రకారం అన్ని ఇన్-ఫ్లైట్ మానవర్స్‌తో పరీక్షించారు. ప్రయోగం మొత్తం సమయంలో రాకెట్ పనితీరు ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు డీఆర్డీవో అధికారులు తెలిపారు. లక్ష్యాన్ని అత్యంత ఖచ్చితత్వంతో తాకడం ద్వారా పినాకా ఎల్ఆర్జీఆర్ యొక్క గైడెన్స్ వ్యవస్థ సామర్థ్యం మరోసారి రుజువైంది. పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ విజయవంతమైన తొలి ప్రయోగంతో భారత సైనిక శక్తి మరింత బలపడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీర్ఘ శ్రేణిలో శత్రు లక్ష్యాలను అత్యంత ఖచ్చితంగా ఛేదించే సామర్థ్యం ఈ రాకెట్‌కు ఉందని, భవిష్యత్తులో సైనిక వినియోగంలో ఇది కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ రాకెట్ వ్యవస్థ భారతదేశ రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని డీఆర్డీవో పేర్కొంది.

## శ్రీశైలంలో చరిత్రాత్మక నిర్ణయం




నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం సమీప గూడెంలో నివసించే చెంచు గిరిజనులకు ఉచితంగా స్వామివారి సర్వదర్శన భాగ్యాన్ని కల్పించింది. డిసెంబర్ 30న ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఇకపై ప్రతీ నెలలో ఒకరోజు చెంచులకు ఉచిత సర్వదర్శనం కొనసాగిస్తామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు ప్రకటించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం చెంచు గిరిజన భక్తులు సంప్రదాయ తప్పెట వాయిద్యాలు, చెంచు నృత్యాలతో స్వామి, అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఇతర అధికారులు చెంచు భక్తులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెంచులు ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి చెంచు భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అమ్మవారి దర్శనాలను కల్పించారు. అనంతరం అన్నప్రసాద భవనంలో చెంచు భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి కూడా చెంచు భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక మేకలబండ గూడెంతో పాటు పలు ఇతర గూడెముల నుంచి వచ్చిన చెంచులు కూడా స్వామి-అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ, తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మేకలబండ చెంచుగూడెన్ని సందర్శించినట్లు తెలిపారు. అప్పట్లో చెంచులు స్వామివారి స్పర్శదర్శనాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ, వారి అభ్యర్థన మేరకు నెలలో ఒకరోజు ప్రత్యేకంగా ఉచిత దర్శనాన్ని కల్పించేందుకు ధర్మకర్తల మండలిలో తీర్మానం చేశామని చెప్పారు. శ్రీశైలక్షేత్ర సంస్కృతి సంప్రదాయాల్లో చెంచులకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, చెంచులు శ్రీ భ్రమరాంబాదేవిని తమ కూతురిగా, శ్రీ మల్లికార్జునస్వామిని తమ అల్లుడిగా భావిస్తారని తెలిపారు. దేవస్థానంలో జరిగే ఉత్సవాల్లో చెంచుల సంప్రదాయ నృత్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతాలు, కార్తికమాస కోటీదీపోత్సవాల్లోనూ చెంచులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని వివరించారు. చెంచు భక్తుల ఎంపికలో ఐటిడిఏ అధికారుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యురాలు జి. గంగమ్మ కూటమి ప్రభుత్వం, దేవస్థాన పాలక మండలి, అధికారులకు చెంచు గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## పండుగ రద్దీకి తగ్గట్లుగా రైల్వే చర్యలు

ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైళ్లకు ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఇదిలా ఉండగా, తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలవడంతో ప్రయాణికుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ జంటనగరాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లేందుకు ముందుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముందస్తు రిజర్వేషన్ ప్రారంభమైన వెంటనే రైళ్ల టికెట్లు వేగంగా బుక్ అవుతున్నాయి. అదే సమయంలో ప్రైవేట్ బస్సుల చార్జీలు పెరగడంతో సామాన్య ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైల్వే అదనపు రైళ్ల ప్రకటన ప్రయాణికులకు పెద్ద ఊరటగా మారిందని వారు అభిప్రాయపడుతున్నారు.



## ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టు భారీ ఊరట




ఉత్కంఠకు తెరపడింది. ఈ తీర్పుతో లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఉపశమనం కలిగింది. 2023లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని వారు వాదించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చింది. అన్ని పిటిషన్లు కొట్టివేయడంతో గ్రూప్-2 నియామక ప్రక్రియకు ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. ఇప్పటికే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందిన అభ్యర్థులకు ఈ తీర్పు పెద్ద ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే తుది ఫలితాలు, నియామకాల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**– జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



మనగళం, కర్నూలు సిటీ : పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ బి-క్యాంప్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మెంటార్ గా ఉన్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో సంభాషించి, విద్యా బోధన, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును పరిశీలించారు. ఆయా సబ్జెక్ట్ లలో ముఖ్యమైన టాపిక్స్ గురించి, పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి అని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి సి,డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వంద రోజుల ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు యూనిట్ టెస్ట్ లను నిర్వహించాలని సూచించారు.

# సక్రమంగా విధులను నిర్వహించకపోతే చర్యలు

**– అంగన్వాడీ టీచర్ ను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు : దేవనకొండ మండలం మాచాపురం అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల జిల్లా కకలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో ఒకే ఒక్క చిన్నారి ఉండడంతో ఉదయం 9.30 గంటలు అవుతున్నప్పటికీ ఎందుకు పిల్లలు లేరని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న ఆ పాప ఏ, బీ, సీ లు కూడా చెప్పలేకపోవడంతో పిల్లలకు ఏమి పాఠాలు నేర్పిస్తున్నారని నిలదీశారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అక్కడే ఉన్న గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా, పెన్షన్ ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా, పెన్షన్ ఇచ్చే సమయంలో డబ్బులు వసూలు చేస్తున్నారా, ప్రతి రోజు పారిశుధ్య సిబ్బంది ఇంటి వద్దకి వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారా, అని ఆరా తీశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపిఓ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ డైట్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం హాస్పిటల్ డైట్ మేనేజ్మెంట్ కమిటీ (హెచ్ డీఎంసీ) సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ వెంకటేశ్వర్లు, సభ్యులు సీఎస్ఆర్ఎంఓ డా.పి.పద్మజ, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడీ డా. శ్రీరాములు, పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్. శ్రీలత, ఓబీజీ ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడీ డా. ఎస్. సావిత్రి, జూనియర్ డాక్టర్ల ప్రతినిధి పీజీ (ఆర్థో) డా. మధుసూదన్ రెడ్డి, కన్వీనర్, ఇన్ చార్జ్ డైటీషియన్ డాక్టర్ ఎం.వి. కిరణ్ వివిధ అంశాలను చర్చించారు. రోగులకు పరిశుభ్రమైన, పోషకమైన, సమతుల్య ఆహారం నిరంతరం అందించేందుకు ప్రస్తుత వ్యవస్థను సమీక్షించడం, డైట్ నాణ్యత, పరిమాణం, సేవలపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ప్రస్తుత డైట్ కాంట్రాక్టర్ ఒప్పందం 15.02.2026తో ముగియనున్న నేపథ్యంలో 16.02.2026 నుండి అమల్లోకి వచ్చే కొత్త డైట్ టెండర్ల ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా డైటరీ విభాగం నేరుగా సూపరింటెండెంట్/సీఎస్ ఆర్ ఎంఓ , డైటీషియన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నందున, రోగుల సంక్షేమ దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు.

# ఎర్రమట్టి తవ్వకాలను అరికట్టాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జగన్నాథ గట్టులో జర్నలిస్టులు కొనుగోలు చేసిన స్థలాల్లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు మళ్లీ సాగిస్తున్నారని, అధికారులు స్పందించి అరికట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నాయకులు జగన్నాథగట్టులో ఎర్రమట్టి తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. గుంతలుగా మారిన తీరును పరిశీలించిన నాయకులు అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 20 ప్లాట్లలో తవ్వకాలు చేపట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలోనూ.. భారీ గా తవ్వకాలు చేపట్టారని, అడ్డుకున్నామన్నారు. మళ్లీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలోనూ తవ్వకాలు మొదలు పెట్టడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశఆరు. అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల ప్లాట్లలో అక్రమ తవ్వకాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల కాలనీకి అప్రోచ్ రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. ఎర్రమట్టి తవ్వకాలకు పాల్పడుతున్న అక్రమార్కులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వీ వెంకట సుబ్బయ్య, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, నాయకులు హుస్సేన్, ప్రసాద్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సుధారాణి సేవలు అభినందనీయం




మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ మెడికల్ కాలేజీ ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుధారాణి అంకితభావంతో విధులు నిర్వర్తించారని, ఆమె సేవలు అభినందనీయమని ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ కొనియాడారు. మంగళవారం నగరంలోని మెడికల్ కాలేజీ యందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఫిజియాలజీ విభాగ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సుధారాణి పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. డాక్టర్ సుధారాణికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డా.సుదా రాణి సీనియర్ డాక్టర్ అని, ఆమె కుటుంబంలో కూడా అత్యధిక మంది వైద్య విద్యలో సేవలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. ఏపీ జీడీఏ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ డాక్టర్ సుధారాణి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, వివిధ విభాగాధిపతులు ప్రొఫెసర్ శ్రీరాములు, డా. రాజేష్, ప్రొఫెసర్ రాం శివనాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్. ఆదిమూలపు సతీష్, డాక్టర్ అరుణ డా.రేణుక, ఏపీ.జి.డి.ఏ నాయకులు డాక్టర్ దమాం శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్. రాధిక, డా. ఎలిజబెత్ రాణి, డా. లక్ష్మి, డా. సోమశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డా. ఉమా మహేశ్వరి, డా. సురేష్, డా. తులసి, లెక్షరర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు న్యాయ సేవా సదన్ నందు మంగళవారం జిల్లాస్థాయి అధికారులతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, బి.లీలా వెంకట శేషాద్రి పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టనున్న న్యాయ అవగాహన ప్రచార కార్యక్రమాలపై సమీక్ష చేశారు. గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని దుర్భర వర్గాలలో పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, కార్మికులకు స్వచ్ఛంద సమాజ రక్షణ చర్యలనపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి కాలుష్యం, శబ్ద కాలుష్యం, నేల కాలుష్యం, ఫ్యాక్టరీలో వ్యర్థాల దుర్వినియోగం పై అవగాహన కల్పించాలని కోరారు. న్యాయ సేవాధికార సంస్థ " ఈ రోజున రక్షించండి– రేపు సురక్షితం చేయండి "అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, సంబంధిత అధికారులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీధర్ బాబు, రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ లాలెప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాటర్ సప్లై వెంకట సాయి కిషోర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, ట్రాఫిక్ సి ఐ. మన్సురుద్దీన్ పాల్గొన్నారు.

# సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని



మనగళం, కర్నూలు సిటీ : భవన నిర్మాణ కార్మిక సెంట్రింగ్ యూనియన్ కార్మికుల విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సెంట్రింగ్ యూనియన్ నగర కార్యదర్శి ఎం వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు, జిల్లా నాయకులు టి రాముడు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సీఐటీయూ 18వ ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు సాగుతాయన్నారు. ఉద్యోగ, కార్మికుల సమస్యల పైన చర్చించి రాబోయే రోజుల్లో ఏ విధంగా మనం పోరాటాలకు సిద్ధం అయ్యేందుకు కార్యాచరణ రూపొందిస్తారని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు చలో విశాఖకు పెద్ద సంఖ్యలో బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ సహాయ కార్యదర్శి రమేష్ దస్తగిరి, లియా కలీఖాన్, అబ్దుల్లా, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

మనగళం, కర్నూలు సిటీ : భారత జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనదని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 2వ తేదీన కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు రాయలసీమ జిల్లాల ఎలక్షన్ జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల నియామకానికి సమావేశం నిర్వహిస్తారన్నారు. యువతకు స్వేచ్ఛాయుత అవకాశాలు, సభ్యత్వ నమోదు నుంచి నామినేషన్ల వరకు పూర్తి వివరాలు వెల్లడిస్తారన్నారు. కర్నూలు జిల్లా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆసక్తిగల 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరంలోపు యువకులు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ఎండీని కలిసిన జిల్లా ఎస్పీ

మనగళం, కర్నూలు క్రైం : ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు కర్నూలు వచ్చారు. కర్నూలు రెండవ ఏపీఎస్పీ బెటాలియన్ అతిథి గృహంలో ద్వారకా తిరుమలరావును జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలరావుకు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం, మొక్క అందజేశారు.



## జనసైనికులు ఆత్మీయ సమావేశం



మనగళం, సి.బెళగల్ : మండల కేంద్రం సి.బెళగల్ లో జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం జరిగింది. జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు పార్టీ శ్రేణులతో మాట్లాడారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు పాటిస్తూ బలోపితం దిశగా జనసైనికులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపితం చేయాలన్నారు. అదేవిధంగా టీడీపీ, బీజేపీ నాయకులతో ఐక్యతగా మెలగాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథాకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, వెంకటేష్, మధు, కృష్ణ, బాలాజీ, రఘు, బద్రి, ఉపేంద్ర, ఆనంద్, గిడ్డయ్య, రఘునాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలి.. చల్లా



మన గళం అవుకు : రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో జీవించాలి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మంగళవారం అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా అవుకు పట్టణంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ భూ లక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయం లో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుండి దర్శించుకోవడం జరిగింది. దర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

## నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



మన గళండోన్ మండలం లోనియు కొత్తపల్లి సబ్ స్టేషన్ నందు నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సూపర్ డెంట్ ఇంజనీర్ (%వా. జు%)సుధాకర్ కుమార్ శర్మ పూజ చేసి ప్రారంభించారు. ఈ పవర్ ట్రాన్స్ ఫార్మర్ వలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా మరియు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (%జు.జు%) కమలాకర్ రావు, శ్రీరాములు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర, గురులింగాచారి, ఉదయ్ ఏఈలు మురళీధర్ రెడ్డి, భానుచందర్ మరియు లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు సబ్ స్టేషన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన టీడీపీ అధ్యక్షురాలు

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : సీఎం చంద్రబాబును కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆమె సీఎంకు బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను సీఎంకు వివరించినట్లు సమాచారం.

## శివదీక్ష మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన కాటసాని దంపతులు



మనగళం, బనగానపల్లె : ఉమామహేశ్వర స్వామి దేవస్థానం యాగంటి క్షేత్రం నందు శివదీక్ష మహోత్సవాలను పురస్కరించుకుని 08-01-2026 నుండి 18-02-2026 వరకు “శివదీక్షమాల” ధారణ కార్యక్రమం జరుగనుంది. ఈ మేరకు మంగళవారం యాగంటి క్షేత్రంలో “శివదీక్షమాల” ధారణ కార్యక్రమ పోస్టర్ ను పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులు ఆవిష్కరించారు.

## కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కాటసాని పూజలు



మనగళం, అవుకు : అవుకు మండలం మంగంపేట తాండ సీతారామపురం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి, సీతారాములను, కాశిరెడ్డి నాయన ను పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, కుమారుడు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి, కోడలు కాటసాని రూపాశ్రీ తో కలిసి కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.


# పది ఉత్తీర్ణతే లక్ష్యంగా ఇష్టంగా చదవాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, హొళగుంద : పదవ తరగతిలో ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు ఇష్టంగా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యార్థులకు సూచించారు. మంగళవారం హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కన్నడ మాధ్యమం)ను, హొళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉందని, బాగా చదువుకోవాలన్నారు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థికి 85 శాతం పైగా మార్కులు వచ్చే విధంగా దృష్టి పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెప్తున్నారు, భోజనం రుచిగా ఉంటుందా, భోజనం సరిపోయినంత పెడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థులను ఆరా తీశారు. కలెక్టర్ ముందుగా ఎల్లార్తి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కన్నడ మాధ్యమం) పాఠశాలను తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఇఓ జి. సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోక రాజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, హొళగుంద ఇంచార్జి తహసీల్దార్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తిరుమలలోని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం వేకువజామున కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వైకుంఠ ద్వారం నుంచి ఆలయ ప్రవేశం చేసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ నాగరాజు...వెంకటేశ్వర స్వామి అశీసులు అందరి పై ఉండాలని ఆకాంక్షించారు.

## నగర స్వచ్ఛతలో కార్మికులే కీలకం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర స్వచ్ఛతలో పారిశుద్ధ్య కార్మికుల పనితీరు కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, కర్నూలు నగరపాలక సంస్థ అధ్వర్యంలో, వాష్ ఇన్స్టిట్యూట్, సహాస్ సంస్థల సహకారంతో 4, 5వ శానిటేషన్ డివిజన్లలోని పారిశుద్ధ్య కార్మికులకు సామర్థ్యం పెంపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేసే విధానం, పని ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ పరికరాలు ధరించుట, ప్రథమ చికిత్స కిట్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హాజరైన కార్మికులకు సర్టిఫికెట్లు, వస్త్రాపు సంచిని అందించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, కోఆర్డినేషన్ జగదీష్, అబుసు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి

మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా లో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు గట్టిగా పని చేస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరల సమావేశం నిర్వహించి 2025 నేర గణంకాల వివరాలను వెల్లడించారు. కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసుధన్ రావు, డిసి ఆర్ బి సీఐ గుణశేఖర్ బాబు, మహిళా పియస్ సీఐ రామయ్యనాయుడు , కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహ, కర్నూలు టు టౌన్ సీఐ నాగరాజా రావు, కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, కర్నూలు తాలుకా సీఐ తేజా మూర్తి, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ పాల్గొన్నారు.

# సి.బెళగల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం.



మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో సి.బెళగల్ మండల కేంద్రంలో జనసేన పార్టీ శ్రేణులతో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు ముఖ్య సమావేశం జనసేన పార్టీ సి.బెళగల్ కార్యాలయంలో నిర్వహించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ,జనసేన పార్టీ సిద్ధాంతాలు జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గం బలోపిత దిశగా జనసైనికులు కలిసి మెలిసి బెళగల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపితం కొరకు జనసైనికులు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా కూటమి జనసేన తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులతో ఐక్యంగా ఉంటూ కూటమిని బలోపిత దిశగా బలపితం చేసే విధంగా పాటుపడాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాటైన ఈ సమావేశం లో పార్టీ వార్డులు, గ్రామస్థాయిలో బలోపేతం, కమిటీలు ఏర్పాటు మరియు క్రియాశీలక సభ్యత్వ నమోదు తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు రాంబాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెళగల్ మండలం నాయకులు దస్తగిరి ,వెంకటేష్, మధు, కృష్ణ కర్నూలు మండల నాయకులు బాలాజీ,రఘు, బద్రి, ఉపేంద్ర, ఆనంద్, గిడ్డయ్య, గూడూరు మండల నాయకులు రఘునాథ్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## న్యూ ఇయర్ ఈవ్: సంబరాల వెనుక దాగిన ఆత్మపరిశీలన

సంవత్సరం చివరి అంచుకు వచ్చేసిన ఈ రోజు కేవలం క్యాలెండర్‌లో మరో తేదీ కాదు. న్యూ ఇయర్ ఈవ్ అనేది మన జీవితాలపై ఒక విరామం తీసుకుని వెనక్కి తిరిగి చూసే అరుదైన అవకాశం. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఆశలు కొత్త లక్ష్యాలతో ముందుకు అడుగు వేయాల్సిన క్షణం ఇది. గడియారం ముళ్లు అర్ధరాత్రి వైపు కదులుతున్న కొద్దీ, మనసులు మాత్రం గత పన్నెండు నెలల జ్ఞాపకాలతో నిండిపోతాయి. విజయాల ఆనందం, విఫలాల వేదన, నెరవేరని కలల బాధ, ఊహించని పాఠాలు ఇవన్నీ ఈ ఒక్క రోజులోనే మన ముందుకు వస్తాయి. ప్రపంచవ్యాప్తంగా న్యూ ఇయర్ ఈవ్ వేడుకలతో మెరుస్తుంది. నగరాల్లో ఆకాశాన్ని చీల్చే బాణసంచా, వీధుల్లో ఉత్సవ వాతావరణం, ఇళ్లలో కుటుంబాలతో కలిసి చేసే ప్రార్థనలు %–% ఇవన్నీ ఒక వైపు. కానీ మరో వైపు, మౌనంగా కూర్చొని తన జీవితాన్ని తానే ప్రశ్నించుకునే వ్యక్తులు కూడా ఉన్నారు. ఈ రోజు యొక్క అసలైన అర్థం అక్కడే దాగి ఉంది. ఆనందోత్సవాల శబ్దం తగ్గిన తర్వాత, మన లోపల వినిపించే ఆ స్వరం "ఈ సంవత్సరం నువ్వు నిజంగా ఏమి సాధించావు?" అనే ప్రశ్నే న్యూ ఇయర్ ఈవ్ యొక్క గుండె. ఈ రోజు వ్యక్తిగత జీవితాలకే కాదు, సమాజానికి కూడా ఒక అద్దం. సంవత్సరాంతానికి వచ్చేసరికి పాలకులు అభివృద్ధి లెక్కలు చెబుతారు, సంస్థలు విజయ గణాంకాలు చూపిస్తాయి, మార్కెట్లు లాభాల కథలు వినిపిస్తాయి. కానీ ఈ అన్నిటి మధ్య అసలైన ప్రశ్న ఈ ఏడాది సామాన్యుడి జీవితం ఎంతవరకు మారింది? ఉపాధి భద్రత పెరిగిందా? న్యాయం సులభమైందా? బలహీన వర్గాల బాధలు తగ్గాయా? న్యూ ఇయర్ ఈవ్ ఈ ప్రశ్నలను మౌనంగా మన ముందుంచుతుంది. సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే, సంబరాల మధ్య కూడా ఒక అసంతృప్తి గాలిలా తిరుగుతూనే ఉంటుంది. న్యూ ఇయర్ ఈవ్ మరో ముఖ్యమైన సందేశం ఇస్తుంది %–% మార్పు అనేది ఒక్క రాత్రిలో జరగదు. ఈ రోజు చేసే సంకల్పాలు, రేపటి ఉదయానికి మరచిపోతే, కొత్త సంవత్సరం కూడా పాత సంవత్సరంలాగే మారుతుంది. వ్యక్తిగా మనం మరింత బాధ్యతాయుతంగా మారాలా? సమాజం పట్ల మన పాత్రను తిరిగి నిర్వచించాలా? మన చుట్టూ ఉన్న అన్యాయాలపై మౌనంగా ఉండకుండా ప్రశ్నించాలా? ఈ ఆలోచనలు కార్యరూపం దాల్చినప్పుడే న్యూ ఇయర్ ఈవ్ కి అర్థం వస్తుంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలకడం అంటే కేవలం రోజును మార్చడం కాదు. మన లోపాలను గుర్తించి, వాటిని వదిలిపెట్టే ధైర్యం తెచ్చుకోవడమే నిజమైన వీడ్కోలు. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం అంటే కేవలం కొత్త కలలు కట్టడం కాదు. ఆ కలల కోసం నిజాయితీగా పనిచేయాలని నిర్ణయించుకోవడమే అసలైన స్వాగతం. సంబరాలు ముగిసిన తర్వాత కూడా మనలో మార్పు కొనసాగితే, ఆ న్యూ ఇయర్ ఈవ్ నిజంగా మన జీవితాల్లో మైలురాయిగా నిలుస్తుంది.సంవత్సరం చివరి అంచుకు వచ్చేసిన ఈ రోజు కేవలం క్యాలెండర్‌లో మరో తేదీ కాదు. న్యూ ఇయర్ ఈవ్ అనేది మన జీవితాలపై ఒక విరామం తీసుకుని వెనక్కి తిరిగి చూసే అరుదైన అవకాశం. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఆశలు కొత్త లక్ష్యాలతో ముందుకు అడుగు వేయాల్సిన క్షణం ఇది. గడియారం ముళ్లు అర్ధరాత్రి వైపు కదులుతున్న కొద్దీ, మనసులు మాత్రం గత పన్నెండు నెలల జ్ఞాపకాలతో నిండిపోతాయి. విజయాల ఆనందం, విఫలాల వేదన, నెరవేరని కలల బాధ, ఊహించని పాఠాలు ఇవన్నీ ఈ ఒక్క రోజులోనే మన ముందుకు వస్తాయి. ప్రపంచవ్యాప్తంగా న్యూ ఇయర్ ఈవ్ వేడుకలతో మెరుస్తుంది. నగరాల్లో ఆకాశాన్ని చీల్చే బాణసంచా, వీధుల్లో ఉత్సవ వాతావరణం, ఇళ్లలో కుటుంబాలతో కలిసి చేసే ప్రార్థనలు %–% ఇవన్నీ ఒక వైపు. కానీ మరో వైపు, మౌనంగా కూర్చొని తన జీవితాన్ని తానే ప్రశ్నించుకునే వ్యక్తులు కూడా ఉన్నారు. ఈ రోజు యొక్క అసలైన అర్థం అక్కడే దాగి ఉంది. ఆనందోత్సవాల శబ్దం తగ్గిన తర్వాత, మన లోపల వినిపించే ఆ స్వరం "ఈ సంవత్సరం నువ్వు నిజంగా ఏమి సాధించావు?" అనే ప్రశ్నే న్యూ ఇయర్ ఈవ్ యొక్క గుండె. ఈ రోజు వ్యక్తిగత జీవితాలకే కాదు, సమాజానికి కూడా ఒక అద్దం. సంవత్సరాంతానికి వచ్చేసరికి పాలకులు అభివృద్ధి లెక్కలు చెబుతారు, సంస్థలు విజయ గణాంకాలు చూపిస్తాయి, మార్కెట్లు లాభాల కథలు వినిపిస్తాయి. కానీ ఈ అన్నిటి మధ్య అసలైన ప్రశ్న ఈ ఏడాది సామాన్యుడి జీవితం ఎంతవరకు మారింది? ఉపాధి భద్రత పెరిగిందా? న్యాయం సులభమైందా? బలహీన వర్గాల బాధలు తగ్గాయా? న్యూ ఇయర్ ఈవ్ ఈ ప్రశ్నలను మౌనంగా మన ముందుంచుతుంది. సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే, సంబరాల మధ్య కూడా ఒక అసంతృప్తి గాలిలా తిరుగుతూనే ఉంటుంది. న్యూ ఇయర్ ఈవ్ మరో ముఖ్యమైన సందేశం ఇస్తుంది %–% మార్పు అనేది ఒక్క రాత్రిలో జరగదు. ఈ రోజు చేసే సంకల్పాలు, రేపటి ఉదయానికి మరచిపోతే, కొత్త సంవత్సరం కూడా పాత సంవత్సరంలాగే మారుతుంది. వ్యక్తిగా మనం మరింత బాధ్యతాయుతంగా మారాలా? సమాజం పట్ల మన పాత్రను తిరిగి నిర్వచించాలా? మన చుట్టూ ఉన్న అన్యాయాలపై మౌనంగా ఉండకుండా ప్రశ్నించాలా? ఈ ఆలోచనలు కార్యరూపం దాల్చినప్పుడే న్యూ ఇయర్ ఈవ్ కి అర్థం వస్తుంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలకడం అంటే కేవలం రోజును మార్చడం కాదు. మన లోపాలను గుర్తించి, వాటిని వదిలిపెట్టే ధైర్యం తెచ్చుకోవడమే నిజమైన వీడ్కోలు. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం అంటే కేవలం కొత్త కలలు కట్టడం కాదు. ఆ కలల కోసం నిజాయితీగా పనిచేయాలని నిర్ణయించుకోవడమే అసలైన స్వాగతం. సంబరాలు ముగిసిన తర్వాత కూడా మనలో మార్పు కొనసాగితే, ఆ న్యూ ఇయర్ ఈవ్ నిజంగా మన జీవితాల్లో మైలురాయిగా నిలుస్తుంది.

# 1. 13 కోట్లు చెక్కును రైతులుకు అందించిన ఎమ్మెల్యే బీవీ...

**– కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం... – జల జీవన్ మిషన్ కు భూమి పూజలు... – టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బి వి**

నందవరం డిసెంబర్ 30 మనగళం న్యూస్ : నందవరం మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీకి సంబంధించి నాలుగు నాలుగవట్లకు జల జీవన మిషనుకు భూమి పూజ కార్యక్రమం చేసి రైతుల పక్షాన నందవరం సొసైటీ కోటి 12 లక్షలు 72,000 రూపాయలు చెక్కును రైతులు అందించటం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఇంకా మంచి రుణాలు అందించి సొసైటీ బ్యాంక్ చైర్మన్ పేరు నిలబెట్టాలని అదేవిధంగా మా పార్టీ పరువు కూడా నిలబెట్టాలని తెలియజేశారు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దోచుకుని తినడానికే సరిపోతుంది అని తెలియజేశారు



నందవరం మండలానికి వచ్చినప్పుడు ఈ నందవరం గ్రామంలో మన హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి ఈ కార్యక్రమంలో దాదాపుగా వివరాలు చూసినప్పుడు మీరు చూస్తే నందవరం వ్యవసాయ సహకార సంఘం అయితే దాదాపుగా 24 గ్రామాలు దీని పరిధిలోకి వచ్చేటువంటి పరిస్థితి ఈ ఒక్క 24 గ్రామాలను ఎందుకు గుర్తు చేస్తున్నా మీ తెలియాలని ప్రతి ఊరి ప్రతి ఊరిలో ఉన్న రైతులు ఇక్కడ అనుబంధం ఉన్నటువంటి సొసైటీ గ్రామస్థాయిలో అత్యధికంగా ఏ రంగమైనా ఉందంటే అది వ్యవసాయ రంగం రైతులు ఇక్కడికి వచ్చినప్పుడు రైతు సోదరులందరూ బాగా ఉండి రైతుల సంక్షేమం బాగా ఉంటే ఏ ప్రభుత్వమైనా కూడా చల్లగా ఉంటుంది మరి ఇక్కడికి వచ్చినప్పుడు ఈ రోజు ముఖ్యంగా గతంలో ఎలక్షన్ల ముందు నందవరంలో ప్రచారంలో నేను కొన్ని విషయాలు చెప్పడం జరిగింది నందవరానికిలకు సంబంధించిన ప్రచార విషయాలు ఏవైతే మాటిచ్చాము ఆ మాట ప్రకారంగా ఈరోజు ఏ కార్యక్రమాలు చేయడానికి వచ్చాను సంబంధించిన మాటలు నమోదైన రోజు సొసైటీ సభ్యుల సంఖ్య 3383 మంది ఉన్నారని చెప్పి సెక్రటరీ నాకు అన్ని వివరాలు నా చేతికి ఇవ్వడం జరిగింది చరిత్ర కలిగినటువంటి ఈ యొక్క సొసైటీని పెడతాను పెట్టినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు జరిగేటటువం అదే రకంగా ప్రతి ఇంటికి వచ్చినప్పుడు మన పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా పోయి ఆ ఇంటికి పోయి మీకు పడిందని చెబుతోంది మండలంలో టిడిపి కార్యాలయం ఓపెనింగ్ చేయడం జరిగింది ఎవరు కూడా పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని ఏదైనా సమస్య ఉంటే పార్టీ ఆఫీసులో కూర్చుని దాన్ని సమన్యం గా చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోనెగండ్ల టిడిపి మండల నాయకులు మరియు ఎమ్మిగనూరు టిడిపి నాయకులు నందవరం టిడిపి నాయకులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా అధికారులు కూడా పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

మన గళండోన్ : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్రా ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకపోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ పట్టుదల మరియు కేంద్ర ప్రభుత్వ మద్దతు కలిసి రాష్ట్రానికి ఒక కొత్త భరోసాను ఇచ్చాయని గత కొద్ది కాలంగా నిలిచిపోయిన అభివృద్ధి చక్రం ఇప్పుడు మళ్ళీ వేగంగా తిరుగుతోందని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు సాధించిన విజయాలన ఒకసారి చూస్తే సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ చేశామని,తల్లికి వందనం పథకం రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం కూటమి ప్రభుత్వం చేసింది. స్త్రీ శక్తి ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం అయిందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమచేశామని, దీపం%–%2 ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు, మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు ఇచ్చామని అన్నారు, నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ది కూటమి ప్రభుత్వం చేకూర్చిందన్నారు. అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు అందించామని,గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామన్నారు. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ – స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం. 15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు . ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు.పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు –నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం – మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ 20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు.అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు – బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం.కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు.13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు.175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ




వన్ ఎంట్రప్రెన్యూర్.విశాఖ ఐటీ హబ్, గూగుల్ %–% రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం.రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ.మార్కెట్ ఇంటర్వెన్షన్ – పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు.కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య ఇలా 2025 లో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు.

## అక్రిడిటేషన్ కార్డులు – మీడియా కార్డుల

# మధ్య ఎలాంటి తేడా లేదు

**– జర్నలిస్టులను విభజించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు – జీఓ 252కి అవసరమైన సవరణలు రాతపూర్వకంగా చేస్తాం**

మన గళం హైదరాబాద్ : అక్రిడిటేషన్ కార్డులు, మీడియా కార్డుల మధ్య ఎలాంటి తేడా లేదని, అక్రిడిటేషన్ కార్డుదారులకు వర్తించే అన్ని ప్రయోజనాలు మీడియా కార్డుదారులకు కూడా సమానంగా వర్తిస్తాయని రెవెన్యూ, హౌసింగ్ ఐఅండ్‌పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. జర్నలిస్టులను విభజించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. నిజమైన, అర్హులైన జర్నలిస్టుల పక్షానే ప్రభుత్వం నిలుస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. జీఓ 252కు సంబంధించి అవసరమైన సవరణలను అన్ని జర్నలిస్టు సంఘాలతో, ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాతపూర్వకంగా చేస్తామని మంత్రి ప్రకటించారు.



అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను మీతోనే ఉన్నాను" అని మంత్రి జర్నలిస్టులకు భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, భద్రతను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మనగళం, నంద్యాల : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టిన రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఆమె సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తసీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ బాషా, టీడీపీ ప్రతినిధి శివరామిరెడ్డి, వైసీపీ నుంచి



సాయిరాం రెడ్డి, బీజేపీ నుంచి చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, సీపీఐ నుంచి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**– 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**– న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి – జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్**

మనగళం, నంద్యాల మరి కొన్ని గంటలలో 2025 వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2026 నకు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి నేడు క్రింది తెలిపిన నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు సీసీ కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నది నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు. అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు. బార్లు మరియు వైన్ షాపులు నిర్ణీత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై




నిఘా ఉంచుతామని అన్నారు. ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలుఉపయోగిస్తున్నాము. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని,నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముక్కోటిఏకాదశి ఉత్సవం

మనగళం శ్రీశైలం : ముక్కోటిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు (30.12.2025) శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజాదికాలు, రావణవాహనసేవ నిర్వహించబడ్డాయి. ఈ ఉదయం గం.3.00లకు ఆలయద్వారాలను తెరచి మంగళవాయిద్యాల అనంతరం గం.3.30ని!!లకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాత:కాల పూజలు జరిపించి గం.4.30!!లకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహామంగళ హారతులు జరిపించబడ్డాయి. మహామంగళహారతుల తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపములో ఉత్తర ముఖంగా వేంచేబు చేయించి విశేష పూజాదికాలను జరిపించబడ్డాయి. ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవసంకల్పాన్ని పఠించారు. ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని, ప్రమాదాలు, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని చెప్పబడింది. అనంతరం ఉత్సవపూజాదికాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. మహాగణపతి పూజ తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి.తరువాత ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తర ద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలోనే రావణవాహనంపై ఆశీనులను చేయించి రావణవాహనసేవ జరిపించబడింది. తరువాత రావణవాహనంపై స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి వెలుపలకు తీసుకువచ్చి గ్రామోత్సవం జరిపించబడింది.ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు. కాగా గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జితసేవలకు అనుమతించడం జరిగింది.


ఈ ఉత్సవంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు కె.శివప్రసాద్‌స్వామి, స్థానాచార్యులు ( అధ్యాపక) ఎం. పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ప్రకృతి మూలమైన చెట్లను కాపాడుకోవాలి.

– శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా ఫారెస్ట్ సంబరాలు.




మనగళం, నంద్యాల ప్రకృతికి మూలమైన చెట్లను కాపాడుకోవాలి శ్రీ సంకల్ప్ పాఠశాల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని బాలాజీకాంప్లెక్స్ లో శ్రీ సంకల్ప్ లో ఫారెస్ట్ డే ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అదినే సుధాకర్ , రమ్యా రెడ్డి ప్రిన్సిపాల్ . ఫ్రీప్రైమరీ చిన్నారులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఫారెస్టు తలపించే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దారు. చిన్నారులు వివిధ జంతువుల చెట్ల వేషదారణలతో అందరినీ మురిపించారు. చిన్నారులు వేసిన నృత్యాలు, గీతాలు, స్కిట్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.అడవి యొక్క ప్రయోజనాలు దానిని కాపాడవలసిన ప్రాధాన్యతను చక్కగా విద్యార్థులు అమూల్యమైన సందేశాలను అందిస్తూ అద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించారు. చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ చిన్నారులకు ప్రకృతి రమణీయత చెట్లు, జంతువుల వల్ల లాభాలను అవి అంతరించడం వల్ల కలిగే నష్టాలను చిన్నారులకు తెలియజెప్పడం కోసం ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం అ న అనందోత్సవాల మధ్య ముగిసింది. ఈ కార్యక్రమం విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు. శ్రీ సంకల్ప్ లో ఘనంగా జరిగిన ఫారెస్ట్ డే ఉత్సవం నంద్యాల పట్టణంలోని బాలాజీకాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ లో ఫారెస్ట్ డే ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అదినేత సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డ ఫ్రీప్రైమరీ చిన్నారులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఫారెస్టు తలపించే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దారు. చిన్నారులు వివిధ జంతువుల చెట్ల వేషదారణలతో అందరినీ మురిపించారు. చిన్నారులు వేసిన నృత్యాలు, గీతాలు, స్కిట్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.అడవి యొక్క ప్రయోజనాలు దానిని కాపాడవలసిన ప్రాధాన్యతను చక్కగా విద్యార్థులు అమూల్యమైన సందేశాలను అందిస్తూ అద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించారు. చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ మాట్లాడుతూ చిన్నారులకు ప్రకృతి రమణీయత చెట్లు, జంతువుల వల్ల లాభాలను అవి అంతరించడం వల్ల కలిగే నష్టాలను చిన్నారులకు తెలియజెప్పడం కోసం ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం అ న అనందోత్సవాల మధ్య ముగిసింది. ఈ కార్యక్రమం విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు.

# పేదల ఆకలి తీర్చేందుకే శ్రీ విశాలక్షి పథకం

– పేద ప్రజల ఆకలి తీర్చే...ఆపద్బాంధవుడు..గోళ్ళ రాజేష్
– రూపాయికే వెజిటబుల్ పలావ్, కర్రి పథకం ప్రారంభం



మనగళం, నంద్యాల పేదల ఆకలి తీర్చేందుకే విశాలక్షి పథకమని, నంద్యాల వాసి, ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో రూపాయికే

వెజిటబుల్ పలావ్, కర్రి ఇస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు, సీనియర్ పాత్రికేయులు నూర్ భాషా తెలిపారు. నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం సమీపంలో ఏర్పాటు చేసిన వెజిటబుల్ పలావ్ కౌంటర్ ను కూరగాయల మార్కెట్ ప్రసాద్, ఏపీయుడబ్లుజె జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాషా, ఏపీయుడబ్లుజె,నంద్యాల ఉపాధ్యక్షులు నూర్ భాషాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేదలకు తన వంతు సహాయం అందించేందుకు పేదల ఆకలి తీర్చేందుకు ఒక రూపాయికే వెజిటబుల్ పలావ్, కర్రీపప్పు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, పేద ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఇటువంటి కార్యక్రమాన్ని గోళ్ళ రాజేష్ తల్లి విశాలాక్షి పేరిట ఈ పథకం నంద్యాలలో ప్రారంభించడం శుభ పరిణామమని, ప్రతిరోజు నిరంతరంగా ఈ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గోళ్ళ రాజేష్ నంద్యాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని, ఇటీవల తుఫాన్ వల్ల పంట దెబ్బతిన్న కౌలు రైతులకు ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక రోగులకు మందులు కొనేందుకు ఆర్థిక సహాయంగా కొన్ని లక్షల రూపాయలు పంపిణీ చేశారని, నిరుద్యోగ వికాస వృత్తి కింద ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున రెండు లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## నందీశ్వరస్వామికి విశేషపూజ





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.12.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించ బడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేష పుష్పా ర్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (30.11.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీర భద్ర స్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.
బయలు వీర భద్ర స్వామి వారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.12.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమార స్వామి వారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్య స్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



## జనవరి 10 న కర్నూలు లో జరిగే బికెఎంయు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



మన గళం గూడూరు: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని భారంగా భావిస్తుందని, ప్రతి గ్రామంలో వలసలను నివారించి వ్యవసాయ కార్మికులకు మూడు పూటలా అన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చడానికి ప్రధాని మోడీ పథకం పన్నాడని, కష్టజీవుల హక్కుల కొరకు ప్రతి కార్మికుడు ముందుకు వచ్చి ఉద్యమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమావేశం మంగళవారం బికేఎంయు మండలఅధ్యక్షులు బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి బికెఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రామ్ జి పేరును ఏర్పాటు చేయడం తగదన్నారు. బడ్జెట్ లో నిధులని తగ్గించి బీజేపీ ప్రభుత్వం పొమ్మనకుండానే పొగ పెడుతున్నారని ఆయన ధ్వ జమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం నిధులను దారి మళ్లించి యంత్రాలతో పనులని చేపట్టాలని, గ్రామ సభల్లో ఉపాధి హామీ పథకం పనులని ఆమోద యోగ్యం కాకుండా ప్రభుత్వం చెప్పే పనులను చెయ్యాల్సి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ కార్మికులు లేని గ్రామంం లేదని అలాంటి వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తోన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిత్యావసరం వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఉపాధి కార్మికులకు ఇచ్చే రోజువారికి వేతనం 300 సరిపోదని కార్మికుల కష్టానికి తగిన వేతనంగా రోజుకు 800 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని బికె ఎంయు డిమాండ్ చేస్తోందని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి కా నబిరసూల్ మాట్లాడుతూ జనవరి 10 వ తేదీన కర్నూలు జిల్లా పరిషత్ హాలులో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు జరుగు తోందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరువుతారని జిల్లాలోని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాష్ట్ర సదస్సు జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. కోడుమూరు సిపిఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం బలిపేతానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గ అధ్యక్షు, కార్యదర్శులు మున్నిస్వామి, శేషుకుమార్ లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతానికి కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు.

– ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, తిమ్మప్ప, ఊరుకుండు, కొళాయిల రాముడు, గోవిందు, బాబురావు, నాగరాజు, హనుమ్మంతు, సురేష్, బాలు, రహేమాన్, పకురుద్దీన్, మల్లి,శివ, మద్ది, లక్ష్మన్న, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని తగలబెట్టిన పోలీసులు





మనగళం, కర్నూలు క్రైం : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో మంగళవారం భారీగా గంజాయిని పోలీసులు ధ్వంసం చేశారు. నిప్పు అంటించి తగలబెట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ కర్నూలు జిల్లా లోని వివిధ పోలీసుస్టేషన్ ల పరిధులలో 27 కేసులలో స్వాధీనం చేసుకున్న 126 కేజీ ల గంజాయిని కర్నూలు నగర సమీపంలోని దిన్నేదేవరపాడు దగ్గర ఉన్న జిల్లా పోలీసు ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు, రెవిన్యూ అధికారులు కలిసి ధ్వంసం చేశామన్నారు. పెండింగ్ ఉన్నటువంటి ఈ ప్రాపర్టీ మొత్తాన్ని కోర్టు మెజిస్ట్రేట్ అనుమతితో, ఎన్ డీపీఎస్ యాక్ట్ ప్రకారం ప్రోసిడింగ్స్ చేసి పంచనామా ప్రకారం గంజాయిని ధ్వంసం చేసి కాల్చి వేయడం జరిగిందన్నారు. దహనం చేసిన గంజాయి విలువ రూ. 10 లక్షల 33 వేలు ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అడిషనల్ ఎస్పీ సుధీర్ బాబు, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, ఎక్సైజ్ డీఎస్పీ రామకృష్ణా రెడ్డి, నోడల్ ఆఫీసర్ సీఐ గుణశేఖర్ బాబు, సీఐలు తేజమూర్తి, విక్రమసింహ, శేషయ్య, నాగరాజారావు, ఇతర ఎస్సైలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి.... ఆలయాలకు పోటెత్తిన భక్తులు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం నందు వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయం నందు భక్తుల రద్దీ నెలకొంది తెల్లవారుజాము నుంచి స్వామి వారిని దర్శించుకున్నారు దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనం చేసుకున్నారు గోవింద నామస్మరణతో ఆలయం మారి మ్రోగింది భక్తులకు ఆలయం తరుపున అల్పాహారం అందజేశారు. స్వామి వారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు



# ఐఏఎల్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న లోక్ అదాల త్ కార్యాలయంలో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరణ జిల్లా లీగల్ సెక్రెటరీ బి .లీల వెంకట శేషాద్రి ఆవిష్కరించారు. భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్ )జాతీయ ప్రధాన కార్యదర్శి బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ పంపించిన కొత్త సెక్షన్ లక్ సంబంధించిన పుస్తకం క్యాలెండర్ ల ను స్థానిక నాయకులతో కలిసి లీల వెంకట శేషాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ న్యాయవాదులకు ఎంతో ముఖ్యమైనది డైరీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్పు చేసినటువంటి బి.ఎన్.ఎస్, బిఎన్ఎస్ఎస్ , బిఎస్ఎ, కొత్త సెక్షన్లకు సంబంధించినటువంటి పుస్తకం క్యాలెండర్ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరమన్నారు. భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు ,జిల్లా కార్యదర్శి బి.ఎస్ .రవికాంత్ ప్రసాద్, జిల్లా కోశాధికారి పీ.దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ షఫీ మాట్లాడారు. భారతదేశవ్యాప్తంగా ప్రతి న్యాయవాదికి ఈ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేసేది భారత న్యాయవాదుల సంఘం( ఐఏఎల్) అని ఉద్ఘాటించారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే అమలు చేయాలని, ప్రతి న్యాయవాదికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిజూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, డెత్ బెనిఫిట్స్ రూ. 20 లక్షలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అండ్ జూనియర్ న్యాయవాదులు ఏ .మాదన్న బి. చంద్రుడు, నాగేంద్ర నాథ్ యాదవ్, రమణయ్య, బద్దల లక్ష్మీనారాయణ, జీవన్, సుబ్బ నరసయ్య, జాస్మిన్, జయంతి సెమీనా, యశ్వంత్ జి. శ్రీనివాసులు ,పవన్ కుమార్, మహేష్ ,రఫీ ,ఖాద్రి, తిరుపతయ్య, కోటి, ఈ. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన అద్భుతం

**– కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని మోడీ సహకారంతో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు. మంగళవారం ఆయన తన గృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తుందని, రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల కొరకు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టారన్నారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విన్నూత సంస్కరణలకు శ్రీకారం చేపట్టారన్నారు. విశాఖపట్నానికి టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు తీసుకురావడంలో లోకేష్ కీలక పోషించారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు.

# సంప్రదాయ నృత్య ప్రదర్శన



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (30.12.2025) వాగ్దేవి నృత్యనికేతన్, కాకినాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, ఆనందతాండవం, భో...శంభో, నమశ్శివాయతే, శంకరా శశిధరా, అర్ధనారీశ్వరం తదితర గీతాలకు మోహన, వాసంతి, మల్లేశ్వరి, భారతి, నిత్యశ్రీవల్లి, శ్రీనిధి,సంతోషి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# గిరిజనులకు దీర్ఘకాలిక జీవనోపాధి కల్పించాలి

**– నైపుణ్యాధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించండి – నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల : చెంచు గిరిజనులకు మెరుగైన, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన ఉత్పత్తులపై శిక్షణ, జీవనోపాధి అవకాశాలపై సమావేశం నిర్వహించారు. డీఎఫ్ఓ విఘ్నేష్ అపోవా, డీఆర్ఓ రామునాయక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 48 చెంచుగూడెంలలో సుమారు 9 వేల మంది గిరిజనులు నివసిస్తున్నారని, వీరిలో ఎక్కువ మంది అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తేనె, ఉసిరి (ఆమ్లు), ఇతర అటవీ ఉత్పత్తుల సేకరణతో పాటు, జ్యూట్ బ్యాగుల తయారీ, గుడ్డ సంచులు, పేపర్ కప్పులు, పుట్టగొడుగుల సాగు, తేనెటీగల పెంపకం వంటి నైపుణ్యాధారిత కార్యకలాపాల ద్వారా వారికి మెరుగైన ఆదాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాటు సారా కాయడం, సేవించడం వంటి దురలవాట్లకు స్వస్తి చెప్పి, నైపుణ్యాభివృద్ధి వైపు గిరిజనులను ఆకర్షించి ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఎన్ఎస్ టీఆర్ ద్వారా ఇప్పటికే పుట్టగొడుగుల సాగు, జ్యూట్, గుడ్డ సంచుల తయారీ, తేనెటీగల పెంపకం వంటి కార్యక్రమాలు ప్రారంభించామని, వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

# రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

**– వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందజేయాలి**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



మనగళం, హొళగుంద : రేషన్ షాపుల ద్వారా సరుకులను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రం హొళగుందలో మూడవ ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ, స్టాక్ వివరాలు, ఈ%-%పాస్ యంత్రాల వినియోగం, కార్డుదారుల హాజరు నమోదు తదితర అంశాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి కార్డుదారుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా 65 సంవత్సరాలు ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న హోమ్ డెలివరీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బసమ్మ, మీనాక్షమ్మ లకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందచేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సేవలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి రాజా రఘువీర్, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, తహసీల్దార్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు





మనగళం, కర్నూలు సిటీ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో గోవింద నామస్మరణ మారుమోగింది. సూర్యనారాయణ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రాతఃకాలంలో ఉత్తర ద్వార పూజ నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైసీపీ కర్నూల్ ఇంచార్జి ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అదేవిధంగా కర్నూలు నగరంలోని ఎస్ నాగప్ప వీధి లోని చెన్నకేశ్వరస్వామి దేవాలయంలో ఎస్వీ మోహన్ రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆర్య నర్సింహులు,చెన్నకేశ్వరరాజు, బాబూరావు,లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల రాయుడు స్వామి దేవస్థానంలో స్వామివారిని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, క్రిష్ణగిరి ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బనగానపల్లె పట్టణ శివారులోని భానుముక్కల గ్రామం రవ్వల కొండపై

**– మారుమోగిన గోవింద నామస్మరణం**



వెలసిన చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వైభవంగా జరిగింది. దేవస్థానం వ్యవస్థాపక,

ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.